# మద్రాసుకు శ్రీ అక్కినేని నాగేశ్వరరావు 'గుడ్ బై'

## విజయావారి సన్మానం: 'పోయిరమ్మని' శివాజీ

## గణేశ్‌ల ఆశీర్వాదం: స్వర్ణపతక వివాదం



'కానిస్టేబుల్ కూతురు'లో కృష్ణకుమారి

అక్కినేని నాగేశ్వరరావు, తమిళ గుండమ్మకథ చిత్రంతో నూరు చిత్రాలను పూర్తి చేశారు. ఆ సందర్భంగా విజయ ప్రొడక్షన్స్‌వారు ఆయనను సన్మానించే నిమిత్తం విజయాగార్డెన్స్‌లో మార్చి 10 వ తేదీన టీపార్టీ ఏర్పాటుతో ఉత్సవాన్ని జరిపారు. ఆనాటి సమావేశానికి కేంద్ర సమాచార శాఖమంత్రి డా॥ బెజవాడ గోపాలరెడ్డి అధ్యక్షత వహించారు. నాగేశ్వరరావు పేరన మద్రాసు విశ్వవిద్యాలయంలో స్కాలర్ షిప్పును రు 25,000 విరాళాన్ని విజయవారు ప్రకటించారు.

ఆనాటి సమావేశానికి తెలుగు, తమిళ నిర్మాతలు, దర్శకులు, నటీనటులు పెక్కుమంది హాజరైనారు. నాగేశ్వరరావుకు సన్మానపత్రాన్ని సమర్పిస్తూ శ్రీ నాగిరెడ్డిగారు ఇలా అన్నారు. "నాగేశ్వరరావు నూరో చిత్రం మా తమిళ 'గుండమ్మకథ' అవటం మా అదృష్టం. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని మా విజయసంస్థ తరఫున ఇరవైఐదు వేల రూపాయల విరాళాన్ని మద్రాసు యూనివర్సిటీకి అందిస్తున్నాం" అంటూ ఆ చెక్కును వేదికపై ఆసీనులైన మద్రాసు ముఖ్యమంత్రి కామరాజ్‌కు శ్రీ గోపాలరెడ్డిగారి ద్వారా అందించారు. ఇలాగే మా విజయ సంస్థ పురోభివృద్ధికి తోడ్పడిన నటీనటులు-రామారావు, రంగారావు, జెమినీగణేశ్, సావిత్రి మొదలైన వారిపేరనకూడా సమయంవచ్చినప్పుడు విజయాసంస్థ ఇదేవిధంగా స్కాలర్‌షిప్‌లను ప్రకటించగలదు అని నాగిరెడ్డిగారు అన్నారు.

తర్వాత బెజవాడ గోపాలరెడ్డిగారు అధ్యక్షోపన్యాసమిస్తూ నాగేశ్వరరావు గుణగణాలను ఆయన దాతృత్వాన్ని అభినందించారు. ప్రభుత్వం యేటా యిస్తున్న ఫిలిం ఎవార్డ్సులోని సువర్ణపతకం ఏ బెంగాలీవారికో వెళ్తున్నది కాని, దక్షిణాది

మా మద్రాసు సినీవిలేఖరి 'శారద'

చిత్రానికి ఒక్కదానికికూడా రావటంలేదని గోపాలరెడ్డి అన్నారు. దక్షిణదేశంలో నాగిరెడ్డి, వాసన్, మేయప్పన్ మొదలైన అతిరథులంతా ఉండికూడా ప్రథమ బహుమతికి అర్హమైన చిత్రాన్ని నిర్మించలేకపోవటం తనకు చాలా విచారంగా ఉన్నదని, దీనికోసం కృషిచేయాలని రెడ్డిగారన్నారు.

తనకు జరిగిన సన్మానానికి, నాగేశ్వరరావు కృతజ్ఞత తెలియజేస్తూ, తను హైదరాబాదుకు వెళ్ళటానికిగల కారణాలను వివరించారు. (ఈ కారణాలను 'జమీన్ రైతు' గతవారం ప్రకటించింది).

తెలుగు నటుల తరఫున శ్రీ కొంగర జగ్గయ్య, నాగేశ్వరరావు నటనను గురించి, కళారాధన గురించి ప్రసంగించారు.

తమిళ నటుడు శివాజీగణేశన్ వేదికపైకి వస్తుండగానే కరతాళ ధ్వనులు మిన్నుముట్టాయి. ఆయన అత్యంతావేశంతో చిన్న ఉపన్యాసాన్నిచ్చారు. "కళాకారునికి భాషా భేదాలు లేవు. తెలుగువారు కాని, తమిళులు కాని ఆవ్యక్తి నటన బాగుంటే ప్రజలు హర్షిస్తారు. నేను ఇప్పటికి దాదాపు అరవయ్యో డెబ్బయ్యో చిత్రాల్లో నటించాను. వాటిల్లో ఫ్లాప్ చిత్రాలూ ఉన్నవి. నా నటన బాగున్న చిత్రాలను ప్రజలు ఆదరించారు. బాగాలేని చిత్రాలను త్రిప్పికొట్టారు. అట్లాగే నాగేశ్వరరావు నటించిన తమిళ చిత్రాలుకూడా. నాగేశ్వరరావుపై తమిళులెన్నడూ చిన్నచూపులేదు. ఆయన్నెవరూ అనాదరించలేదు. అలాంటి ఆలోచనే లేదు కాబట్టే, తమిళులు, నాగేశ్వరరావు నటించిన కీలుగుర్రం, దేవదాసు, తోడికోడళ్ళు, మాంగల్యబలం, శైలామ్మ చిత్రాలను ఆదరించారు. వారికి భాషాద్వేషమే ఉంటే ఆయన చిత్రాలను ఆదరించేవారా? ప్రేక్షకులకు ఈ సంకుచితభావాలను మనం అంటగట్టకూడదు...నాగేశ్వరరావు హైదరాబాద్ వెళ్తున్నారని, అక్కడో పరిశ్రమను స్థాపించనున్నారని

—తరువాయి 11 వ పేజీలో




దేశ అంతరంగిక రక్షణకు ప్రతి భారతీయ మహిళ ఇప్పుడు చేయగలిగింది చాలా వుంది. మహిళా వ్యవస్థల ద్వారా రక్షణ కృషిలో పాల్గొనండి. చేయవలసింది ఎంతో వుంది. జాతీయ రక్షణ నిధికి విరాళాలివ్వండి, విరాళా లిచ్చేటట్లు ఇతరులను ప్రోత్సహించండి. రక్షణ సర్టిఫికేట్లు కొనండి. ఇదేగాక పరుక్రమశిక్షణ, ప్రవర్తన, దృక్పథం మొదలైన వాటిలో స్వయంగా చేయవలసిన కృషి ఇంకా వుంది.

- వ్యర్థ వ్యయం మానండి; అనాలోచితంగా కొనటం మానండి; అధిక ధరలను చెల్లించవద్దు.
- బంగారం కొనవద్దు. దేశావసరాలకు మీ బంగారం యివ్వండి.
- మీరు ఏపని చేస్తున్నా దృఢతర దీక్షతో పనిచేయండి; సమర్థంగా చేసిన ప్రతి పని జాతీయ కృషిని, భారతదేశ స్థితిని శక్తివంతం చేస్తుంది.
- ఆలసత్వం వదిలి అవరణకు పూనుకోండి.

## అప్రమత్తులై వుండండి

-జాతీయ రక్షణ కృషిలో పాల్గొనండి

DA 62/F7

# ప్రశ్నోత్తరావళి

**విప్పగుంట నరసింహం, కావలి**

ప్ర: మీరు ఒక తమ్ముడను జవాబిచ్చుచు ఎన్. ఎ. టి. వారు ఆరు చిత్రములు నిర్మించినారని, అందులో రెండే శత దినోత్సవములు చేయించుకొన్నవని అన్నారు. కాని, రామారావుగారు రాజమండ్రిలో ప్రసంగిస్తూ వారు నిర్మించిన చిత్రాలలో నాలుగు శతదినోత్సవములు జరుపుకున్నవని అన్నారు. ఏదినిజం?

ప్రశ్నలను
ఈ క్రింది చిరునామాకే పంపాలి.
"శారద",
69 లేక్ వ్యూరోడ్, మాంబళం,
మద్రాసు-33.

జ: ఎన్. ఎ. టి. అధినేత ఆయన చెప్పిన మాట కాదని ఎట్లా అంటాను.

**ఎం. వి. సుబ్బారావు.**

ప్ర: ఈనాటి చలనచిత్ర పరిశ్రమపై మీ అభిప్రాయం?

జ: ఒక్కముక్కలో చెప్పాలంటే-ఆరోగ్యకరంగాలేదు.

**కె. సి. నాయుడు, కావలి.**

ప్ర: శ్రీమతి భానుమతి ఒకరోజు కారులో షికారు వెళ్ళుచుండగా, కొంతమంది రౌడీలు ఆమెకారునాపి దౌర్జన్యం చేశారని విన్నాము. ఎంతవరకునిజము?

జ: ఇది పిచ్చాటివిషయమేమో. చాలా పుణ్యాత్మేళ్ళక్రిందట జరిగిన ఈ విషయం యిప్పుడడుగుతున్నారా?

**సి. హెచ్. నారాయణరావు.**

ప్ర: ఒకనాటి ప్రముఖ యువనటుడుగా పేరొందిన రామశర్మ 'రామదాసు'లో తప్ప మిగిలిన చిత్రాలలో కనిపించకపోవటం, దర్శక నిర్మాతల వైముఖ్యమా లేక ఆయన నటనాకౌశలము సన్నగిల్లనా?

జ: ఇందులో దర్శక నిర్మాతల లోపమేమీ లేదు. నాలుగురోజుల క్రిందటే ఆయన్ని నేను చూశాను. ఆయన పర్సనాలిటీలో చాలా మార్పువచ్చింది. మరి నిర్మాతలను అనటంవేనికి!

**ఎం. ఎస్. నసీర్ బాషా, నెల్లూరు.**

ప్ర: అక్కినేని నాగేశ్వరరావుగారికి ఫోటో పంపమని ఎన్నిజాబులువ్రాసినా పంపలేదు. అదే, ఎన్. టి. రామారావుగారికి వ్రాస్తే ఫోటో పంపించారు. వారు పంపకుండుటకు కారణమేమో దయచేసి తెలుపుతారా?

జ. నాగేశ్వరరావు 'ఫాన్‌మెయిల్'ను ఎప్పుడూ అశ్రద్ధచేసేవారుకారు. మీకు ఫోటో పంపలేదంటే ప్రత్యేకకారణం ఏదీ ఉండదు. ఇంకోకే మీ ఉత్తరం అందింది లేదో!

**ఎస్. మాలెకొండయ్య**

ప్ర: నాగేశ్వరరావుగారు వ్యాపారరంగం

—తరువాయి 10 వ పేజీలో

